




# దిన పత్రిక తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 338 బుధవారం 4-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

## హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా : సీఎం రేవంత్‌రెడ్డి



**తొలి సమయం హైదరాబాద్,** హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాద్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్ధమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేర నియంత్రణ చట్టాలు
# బలమైన ముందడుగు

**బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి**

**భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు**

**చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ**



**చండీఘడ్,డిసెంబర్3:** రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యాంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది.

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్3:** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందన్నారు.

## మహారాష్ట్రలో ఆశ్చర్యకర
# రాజకీయ పరిణామాలు

**"షిండే మళ్లీ సీఎంగా రావాలి" అంటూ బ్యానర్లు**

**బాంబే,డిసెంబర్3:** మహారాష్ట్రలో గురువారం నాడు నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారోత్సవానికి ఓవైపు ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ, సీఎం పదవి విషయంలో అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్ నాథ్ షిండే... వీలైతే మరో డిప్యూటీ సీఎంగా అజిత్ వార్... ప్రస్తుతానికి ఈ సమీకరణం ప్రచారంలో ఉంది. బీజేపీ హైకమాండ్ చెప్పిన మాట వింటానని ఏక్ నాథ్ షిండే చెబుతున్నప్పటికీ, షిండేనే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని బ్యానర్లు వెలిశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇదొక ఆసక్తికర పరిణామం. తాజాగా ఛత్రపతి శంభాజీ నగర్ లో షిండే బొమ్మతో భారీ బ్యానర్లు, హోర్డింగ్ లు దర్శనమిచ్చాయి.

## భవనాల లే ఔట్ల అనుమతులు
# మరింత సరళం

- **బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం**
- **రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం**
- **నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం**
- **ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**తొలి సమయం హైదరాబాద్,** భవనాలు,లే అవుట్ల అనుమతు లకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానా న్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్‌నౌఅనే యాప్ ను అందుబా టులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా మని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు,లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు.

## లక్ష కేసులు పెట్టినా సరే

**ప్రజా కోర్టులో నీకు శిక్ష తప్పదు : హరీశ్‌రావు**



**హైదరాబాద్, డిసెంబర్ 3 :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయి స్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు.నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## పెళ్లి పీటలెక్కనున్న
# పివి సింధు

**22న స్టార్ బ్యాడ్మింటన్ వివాహం**

**హైదరాబాద్‌కు చెందిన వెంకటదత్తసాయితో మనువు**

**హైదరాబాద్,డిసెంబర్3:** భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు పెట్టిపీటలు ఎక్కబోతోంది. త్వరలో పెళ్లి చేసుకోబోతోంది. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయిని సింధు మనువాడనుంది. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్ లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఈ విషయాన్ని సింధు తండ్రి పీవీ రమణ వెల్లడించారు. కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు కుటుంబాలకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. ఆ పరిచయం కాస్తా ఇప్పుడు బంధుత్వంగా మారబోతోంది. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది.



## 'ఫంగల్' తుఫాను తమిళనాడులో
# భారీ విధ్వంసం

**రాష్ట్రంలో సంభవించిన విపత్తు, భారీ నష్టం**

**పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని ఆరా**

**రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ**

**విల్లుపురం, డిసెంబర్3:** 'ఫంగల్' తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తు, అక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదల పరిస్థితిపై సమాచారం అందుకున్నారని ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక వర్గాలు తెలిపాయి. స్టాలిన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తమిళనాడులోని ఉత్తర ప్రాంతంలోని విల్లుపురం జిల్లాలో సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాల కారణంగా అపూర్వమైన వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు నీటమునిగడంతో పలు గ్రామాలు, నివాస కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో వేసిన పంటలు కూడా నీట మునిగాయి. ఇదిలా ఉండగా, తిరువణ్ణామలైలో డిసెంబర్ 1 రాత్రి కురిసిన వర్షాల సమయంలో బురద జారడం, కొండపై నుండి పడిన రాయి కారణంగా ఐదు మృతి చెందారు. అంతకుముందు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, ఫెంగల్ తుఫాను రాష్ట్రంలో భారీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. 2,000 కోట్ల మధ్యంతర సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీని కోరారు. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, జీవనోపాధిని తాత్కాలిక పునరుద్ధరణకు పరిపాలన ద్వారా ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.ఫెంగల్ తుఫాను గత నెల నవంబర్ 23న అల్పపీడనంగా ఏర్పడి దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని 14 జిల్లాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. తొలుత తిరువారూరు, తంజావూరు, మైలాడుతురై, నాగపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం స్టాలిన్ తెలిపారు.దీంతో పాటు రాజధాని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆ తర్వాత డిసెంబర్ 1న ఈ ప్రాంతాల్లో తుఫాను తాకడంతో కడలూరు, కళ్లకురిచ్చి, విల్లుపురం, తిరువణ్ణామలైలో రోడ్లు, విద్యుత్ లైన్లకు భారీ నష్టం వాటిల్లింది. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పలుచోట్ల నేలకొరిగాయి.జిల్లాల్లో కూడా భారీ వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం వాటిల్లింది.

# అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం.

**అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం.**
**డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు.**
**ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064.**
**ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి- ఏసీబీకి సంప్రదించండి.**
**లంచం అడిగితే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.**
**వరంగల్ రేంజ్ 9154388912.**
**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సిం**




**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 3:** జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రము, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ సి ఐ తో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథం లో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. మహబూబాబాద్ జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా లో డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వాలని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388912 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ, ఎ.సి.బి. సి.ఐ. రాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వీఆర్ఏ ల వారసులకే ఉద్యోగాలు ఇప్పించాలి

**అదనపు రెవిన్యూ కలెక్టర్ వీర బ్రహ్మాచారికి వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు**




**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 3:** జిల్లాలోని వివిధ మండలాలలో వీఆర్ఏలుగా పనిచేస్తున్న ఉద్యోగులు 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఏ లకు పే స్కేల్,వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది.ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఏ జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం.81,85లను విడుదల చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎల్లో డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్ గా పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్,రెవెన్యూ శాఖతో పాటు,మున్సిపల్,ఇరిగేషన్,మిషన్ భగీరథ,విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది వీఆర్ఏలను ప్రభుత్వం సర్దుబాటు చేసింది.ఆ జీఓలో ఉన్న మిగతా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 16 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది.జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 16 నెలలుగా వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నామని ప్రభుత్వ జీఓ లు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాక పోతుందా అని కొందరు,తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం,ఎకరం భూమిని రాసి ఇచ్చారు.అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చామని,ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా,మానసికంగా విఆర్ఏల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 280 మందికి పైగా విఆర్ఏ లు మరణించారని,ఇంకా అనేకమంది విఆర్ఏ లు అనారోగ్యాలకు గురవుతున్నారని పలుమార్లు ముఖ్యమంత్రి,మంత్రులను,రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి తమ సమస్యలు విన్నవించినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు.గత 16 నెలలుగా గతంలో 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఏ లు గా చేస్తున్నారని,వయస్సు పైబడి అనారోగ్యం పాలైనా,తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్ఏ లుగా విధులు నిర్వహిస్తున్నామని,61 సం?ల విఆర్ఏ ల వారసులకు ఉద్యోగం ఇవ్వడం ఫలితంగా చదువుకున్న యువత,అనుభవం అర్హతలున్న వారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు.ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని,వారసత్వ విఆర్ఏ ల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయాని,నూతన ప్రజా ప్రభుత్వం మా 3,797 మంది 61 సం లు వయస్సు పైబడిన విఆర్ఏ ల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి మా దళిత,బలహీన వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల విఆర్ఏ ల కుటుంబాలను ఆదుకోవలని ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, యాకయ్య,శ్రీకాంత్,గౌస్ పాషా,వెంకటనర్సు,రమేష్,యక్కమ్మ,వలి యాంబి,శైలజ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదు

**మిల్లర్లను హెచ్చరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**తొలి సమయం భూపాలపల్లి డిసెంబర్ 3:** రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయ రావు మిల్లర్లును హెచ్చరించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ డిఎం, డిఆర్డీఏ, సహకార, మార్కెటింగ్, మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందికి గురి చేస్తే సహించని అన్నారు.ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతను తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు.ఇష్టం లేకపోతే తీసుకోవద్దని మిల్లులను మూత పెట్టుకోవాలని, అంతేకాని రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.నష్టపోతున్నామని చెప్పినప్పుడు వ్యాపారాలు ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవస్థ ఎందుకు ఉందని బంద్ పెట్టుకోవాలని అన్నారు. రైతులను దోపిడీ చేస్తే ప్రజాప్రతినిధులు,అధికారుల ఉండి దేనికని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగోలుగా దోచుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని రైతులను ఎందుకు వేధిస్తున్నారని మనమేమన్న ఏమైనా బ్రిటిష్ పాలనలో ఉన్నామా చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యాపారులు మీరు ఎదగాలి ..కానీ రైతులను దోపిడీ చేయొద్దని పేర్కొన్నారు.బ్రతిమిలాడి ఇవ్వాల్సిన అవసరం లేదని అలాంటి మిల్లులను బందు పెట్టి ఇతర మిల్లులకు తరలిస్తామన్నారు.రైతు నుండి ఫిర్యాదు వస్తే మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు.ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత డిసిఓ,డిఆర్డిఓ, డిఎం, మిల్లర్లదే బాధ్యతని, రైతుకు ఎలాంటి బాధ్యత ఉండదని ఆయన స్పష్టం చేశారు. కాటా పెట్టిన తర్వాత రైతుకి ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు.అడ్డంగా మాట్లాడటం సమంజసం కాదని రైస్ మిల్లర్లు పెత్తనం చేస్తామంటే కుదరదని మానవత్వం ఉండాలని పేర్కొన్నారు.దోపిడీ జరిగితే చర్యలు ఉంటాయని మిల్లర్లు వద్ద అధికారులు ఎందుకు మూడు గంటలు ఉండాల్సిన అవసరం ఏంటని డిసిఓ ను ప్రశ్నించారు.చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహకార సంఘాలు కమిషన్లు తీసుకుంటున్నారు కానీ రైతులకు సేవ చేయటంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులను మిల్లర్లు వద్దకు పంపొద్దని డిసిఒ,డిఆర్డిఓదే బాధ్యత ఉందని తెలిపారు.రైతుల బాధ చెప్పనలవి కాకుండా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.మిల్లరులపై ఏం చర్యలు తీసుకొన్నారో చెప్పాలని డిసీఓను ప్రశ్నించారు.ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియపై మొగలపల్లి సింగిల్ విండో చైర్మన్ తో ఫోన్లో మాట్లాడించారు.ఎందుకు ఇలా జరుగుతుందని డీసీవో ను ప్రశ్నించగా ఒకటి,రెండు చోట్ల జరుగుతుందని డిసిఓ చెప్పిన సమాధానంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.12 రోజుల నుంచి రైతులను మిల్లర్లు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని డిసిఓ చర్యలు తీసుకోవడం లేదని, కొనుగోలులో కమిషన్లు మాత్రం కావాలని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,డిసిఎస్ఓ శ్రీనాథ్,డిఎం రాములు,సహకార అధికారి వాలియానాయక్,డిఆర్డిఓ నరేష్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి లో విజయ డంకా మ్రోగించి యాడాది పూర్తి

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు**
**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం**



**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 3:** పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యేలు ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా పార్టీ శ్రేణులు నియోజకవర్గ నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి మిఠాయి పంచారు.. నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని జానకి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమపై ప్రేమాను రాగాలు కురిపించి. మా కుటుంబాన్ని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు పాలకుర్తి లో నియంతృత్వానికి సేవా గుణానికి జరిగిన ఎన్నికల యుద్ధంలో సేవా గుణానికి ప్రియారిటీ ఇచ్చారని నియంతృత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు రుణం తీర్చుకుంటానని ప్రతి కుటుంబానికి చేతనైన రీతిలో వెలుగులు పంచుతానని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధలు తీసుకుంటుందని అన్నారు ప్రజలకు ఏమాత్రం సమస్యలు ఉన్నా నేరుగా సంప్రదించి పరిష్కరించుకోవాలని హితవు పలికారు పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం నిరుపేదల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**ప్రజాప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత**
**ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి**



**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 3:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంమ్మెల్యే కమెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 39 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు ల20,34,000 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డీ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్నారు పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు అన్నారు నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా,తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యం, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరామ్, దారావత్ సురేష్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 3:** మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పని చేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506, రెడ్ విత్34,ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీ స్తున్నందుకు, నీ నిజ్యస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు.

## ప్రధమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# వాతావరణ పవన సూచిక ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవగాహన కార్యక్రమం

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 3:** జిల్లా కురవి మండలం చింతపల్లి గ్రామంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరంజిల్లాకో-ఆర్డినేటర్ స్రవంతి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థిని,విద్యార్థుల్లో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో వారి వారి నైపుణ్యాలను వెలికి తీస్తూ వారిని ఆ వృత్తిలో రానించే విధంగా తమ వంతు చేయూత నిచ్చే భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పిల్లలు ఎలా చేశారనే దాని గురించి క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల ప్లాస్టిక్ ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలోజరిగింది మహారాష్ట్ర నుండి క్రియేటివ్ క్లబ్ సంబంధించిన బృందం రమేశ్వర గిరి,శ్రావణ విజిటింగ్ చేసి పిల్లలతో మాట్లాడుతూ వివిధ రకాల సైన్స్ గురించి పరిశీలించి అవగాహన కల్పించారు.స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ నాయక్ ఈ స్వచ్ఛంద సంస్థ చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమాన్ని



ప్రత్యేక్షంగా ఆసక్తిని కనపర్చారు పిల్లలకు వివిధ రకాల అవగాహన కల్పిస్తున్నారని అభినందించారు.క్రియేటివ్ క్లబ్ టీం లీడర్స్ తాటి మల్లయ్య,శ్రీహరి సింగు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.పిల్లలు వారి యొక్క అభిప్రాయాన్ని మాటల్లో వర్ణించ లేక పోయారని, ఇలాంటి ఎగ్జిబిట్స్ మేము ఎప్పుడు ఎక్కడ చూడలేదని అన్నారు టీవీలలో,పేపర్లో చూడడం తప్ప మేము ఎప్పుడూ ఇలా చేయలేదని, క్రియేటివిటీ క్లబ్ సైన్స్ పట్ల ప్లాస్టిక్ రీసైక్లింగ్ పిల్లలు చేస్తుంటే మాకు చాలా ఎక్సైట్మెంట్గా అనిపించిందని అన్నారు. ఇలాంటి రకరకాల ఎక్స్పరిమెంట్స్ మాకు ఎప్పుడు నేర్పిస్తూ ఉండాలని పిల్లలు కోరుకున్నట్లు జిల్లా కో - ఆర్డినేటర్ స్రవంతి తెలిపారు.

# 20సంవత్సరాలుగా నివసిస్తున్న కేటీఆర్ కాలనీకి పలు సమస్యలు

- **నడవడానికి కాలనీ వాసులకు దారి లేదు** • **సీసీ రోడ్లు సైడ్ కాలువలకు నిధులు ఇవ్వండి**
- **ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం నరసింహకు**
- **వినతి పత్రం ఇచ్చిన కాలనీ వాసులు, సామాజిక కర్త కొండ్ర ఎల్లయ్య**

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 3:** మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని( 17వార్డ్ ) జగ్జీవన్ రామ్ కేటీఆర్ కాలనీ ఏర్పడి దాదాపు 20సంవత్సరాలు కావొస్తుంది, కానీ సమస్యలతో సత మతం అవుతున్నామని కేటీఆర్ కాలనీ నాయకులు సామాజిక కర్త కొండ్ర ఎల్లయ్య తెలంగాణా రాష్ట్ర సలహా దారు వేం నరేందర్ రెడ్డి, మరియు ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర నరసింహకు వారి నివాస గృహాల్లో వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా కోండ్ర ఎల్లయ్య కాలనీకి సంబంధించిన అనేక సమస్యలను ఏకరవు పెట్టారు. కాలనీలో మౌలిక వసతులు లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం సైడ్ కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం లేదని అన్నారు దీర్ఘకాలికాలంగా ఈ కాలనీలో నివాసం ఉంటున్న మాకు పేర్కొన్న అవసరాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.. కనీసం నడవడానికి కాలనీవాసులకు దారి లేదని ఆవేదనపడ్డారు 281/4, 281/5 సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమి నుండి 24 ఫీట్ల దారి కూడా కల్పించాలని అన్నారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు పార్లమెంటరీ సభ్యులతో మాట్లాడి త్వరలో కేటీఆర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకపోడు సేవాసమితి జిల్లా అధ్యక్షులు పులి శ్రీను. జగ్జీవన్ రామ్ కాలనీ అధ్యక్షులు ముప్పు



గుట్టయ్య మహా జన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాధా ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు కుక్కల సుధారాణి దేవి ఉపేందర్ గుంజే బాబు నీరుడు బాలరాజు కుక్కల భాను దేశబోయిన సతీష్ సత్యపాల్ మల్లిపాక ఉమా గద్దెల లలిత జనక మాధవి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# రైతులను విద్యుత్ విషయంలో ఇబ్బందులు పెడితే చర్యలు

**- విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి - నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు..**

**- గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి - ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

కరెంటు కు సంబంధించి రైతులను ఇబ్బంది పెడితే సీరియస్ చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబు, పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎంమ్మెల్యే అడిగి తెలుసుకున్నా. గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో



ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉన్నది అన్నారు . గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. . పాలకుర్తి మండలం లో 400 మిడిల్ పోల్స్, కొడకండ్ల మండలంలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు పాలకుర్తి మండలంలో తొర్రూరు, మల్లంపల్లి, ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని, వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు.. విద్యుత్ శాఖ సమీక్షా కార్యక్రమం లో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు రాంబాబు, రాకేష్, మన్విత ఏవో గోపాల్ రెడ్డి. వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ,డిసెంబర్3:** గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు.

## ఇందిరమ్మ స్ఫూర్తితో
# ప్రజాపాలన నడుస్తోంది

**శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్**



**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 3**

ఇందిరమ్మ స్ఫూర్తితో ప్రజా పాలన కు తెలంగాణ రాష్ట్రంలో నాంది పలికామని శాసనసభ్యులు భూక్య మురళి నాయక అన్నారు. మున్సిపాలిటీలోని 18వ వార్డు వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మండపంలో ప్రజా పాలన విజయోత్సవ సభ మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తవుతున్నందున విజయోత్సవ సభలు మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో జరుగున్నందుకు సంతోషంగా ఉన్నది, అన్నారు కష్టపడి ఇష్టపడి ప్రజలు గెలిపించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు, ఇది ఇందిరా గాంధీ స్ఫూర్తి తో కొనసాగుతున్న ప్రభుత్వం అన్నారు 6 గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత కరెంట్ రుణమాఫీలు,అన్నారు తదుపరి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను శాసనసభ్యుల చేతుల మీదుగా సన్మానించారు రవి సువార్త అనిత,అమృత, లను ఘనంగా శాలువలతో పూలమాలలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సిపిఎం ఫ్లోర్ లీడర్ సోమయ్య, సిపిఐ ఫ్లోర్ లీడర్, అజయ్ సారధి రెడ్డి, ఎడ్ల వేణు, విజయమ్మ,కోడి శ్రీనివాస్ మహబూబాబాద్ పురపాలక కమిషనర్, నోముల రవీందర్ డి ఈ చిప్ప ఉపేందర్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక బృందం రవీందర్ గౌడ్ కళాకారుల బృందం మహబూబాబాద్ పాల్గొన్నారు.

## జీవో 81 ప్రకారం 3797మంది
## వీఆర్ఏ పోస్టులు వారసులకే ఇవ్వాలి




**వీఆర్ఏ జిల్లా జాక్**

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 3:** జీవో 81 ప్రకారం 3797మంది రిటైర్డ్ ఉద్యోగస్తుల ఉద్యోగాలను వారి వారసులకే అవకాశం కల్పిస్తూ ఇవ్వాలని జిల్లా వీఆర్ఏ జాక్ డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వర్తించింది ఈ సందర్భంగా వీఆర్ఏ జాక్ అధ్యక్షులు తప్పెట్ల వెంకటేష్ మాట్లాడుతూ.. వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని అన్నారు గత ప్రభుత్వం 16, 798 మందికి వీఆర్ఏల ఉద్యోగాలను విద్యార్హతలను బట్టి వారసులకు ఇచ్చింది అన్నారు ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి పై వీఆర్ఏలుగా ఎన్నో ఆశలు పెట్టుకున్న మాకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు ఉపాధ్యక్షులు నీరటి యాదయ్య సెక్రటరీ, మహేష్ కుశాధికారి వసంత శ్రీ కలకందుల వెంకటేష్ తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు,
## పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

**తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం**

**ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ**

**హైదరాబాద్,డిసెంబర్3:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమగ్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

# ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు



**తొలి సమయం భూపాలపల్లి డిసెంబర్ 3**
మంగళవారం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వరకు 2 కే రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అన్ని శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు, యువత అధికసంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ...ప్రజా విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన 2 కే రన్, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు. 2కే రన్‌లో వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని,ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు నిర్వహించిన ఈ 2 కే రన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 65 మంది మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కు ఈ 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లాలో మరింతగా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఆరోగ్యపరీక్షలు చేపించుకున్నారు.మున్సిపాలిటీలో 65 మంది పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏదేని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, సన్న దాన్యానికి 500 బోనస్, 200 లోపు యూనిట్లు వినియోగదారులకు ఉచిత విద్యుత్, 500లకు రాయితీపై గ్యాస్ ఇస్తున్నామని తెలిపారు. త్వరలో ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడం కోసం 2 కే రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యం ముఖ్యమని ప్రజలకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు, యువతి, యువకులు పాల్గొన్నారు.

# 6 అబద్ధాలు..66 మోసాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**- హామీల అమలుపై కాంగ్రెస్ ను ప్రజలు నిలదీయాలి - రేవంత్ ను ప్రశ్నించే వారంతా మానవ మృగాలేనట..!**

**- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కాంగ్రెస్ కు సంబంధాలు - బిజెపి నేతలు జన్నే మొగిలి, మోరే రవీందర్ రెడ్డి**



కాంగ్రెస్ పార్టీది గ్యారంటీల గారడి అని బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ జన్నే మొగిలి, బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు ఘాటు విమర్శలు చేశారు. మంగళవారం బిజెపి మొగుళ్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు చెవ్వ శేషగిరి యాదవ్ అధ్యక్షతన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ప్రముఖ జన్నే మొగిలి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు నిలదీయాలని, ఎన్నికల హామీలపై ముఖ్యమంత్రి రేవంత్ ను ప్రశ్నించే వారంతా ఆయన దృష్టిలో మానవ మృగాలేనట అని అంటూ వారు చురకలంటించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలో కనీసం అవగాహన లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు తాము అది చేశాం..ఇది చేసాం అని చేస్తున్న నేతల ప్రసంగాలను ప్రజలలో ఎండగట్టేందుకు బుధవారం మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురం గ్రామం నుండి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరుగుతుందని, ఈ ర్యాలీ మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి టేకుమట్ల, చిట్యాల మండలాలకు ఈ రెండు మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి చిట్యాల మండల కేంద్రానికి ఈ ర్యాలీ చేరుకుంటుందన్నారు. 6 గ్యారంటీల పేరుతో 420 హామీలు ఇచ్చి, తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ దగాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ బైకు ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో కాంగ్రెస్ పార్టీ సంబంధాలు పెట్టుకుని తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ ఎదగకుండా అడ్డుకునేందుకు నీతిమాలిన రాజకీయాలకు తెర లేపారన్నారు.

# మీరు అనుభవిస్తున్న మున్సిపల్ చైర్మన్ పదవి పొంగులేటి ఇచ్చిన బిక్ష

**కాపు సీతాలక్ష్మి స్థాయిని మించి మాట్లాడుతున్నారు**

**సుపరిపాలన అందిస్తున్న ఘనత మంత్రులదే**

**విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

**పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 3:**
మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వంపై అడ్డగోలుగా నోరు పారేసుకుంటే సహించబోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు పలువురు కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెట్టిన భిక్షతో మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని అనుభవిస్తూ కాంగ్రెస్ పాలనను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చైర్ పర్సన్ హోదాలో ఉండి అభివృద్ధికి కోసం కృషి చేయాల్సింది తమ పార్టీ పెద్దల మెప్పు కోసం ప్రజల్లోకి తప్పుడు సాంకేతాలు వెళ్లేలా రాజకీయాలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మున్సిపాలిటీ సొమ్మును చైర్పర్సన్ దారుణంగా దోచుకుందని విమర్శించారు. కోళ్ల వేస్టేజ్ టెండర్ విషయంలో భారీగా అవినీతి జరిగిందని ఇందులో ప్రధాన పాత్ర మున్సిపల్ చైర్పర్సన్ దేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. పాత కొత్తగూడెంలో డబుల్ బెడ్ రూమ్ పథకం పూర్తిగా పడకేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల పదవిలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత దశనివారీగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ఇటు చైర్ పర్సన్ తో పాటు అటు గులాబీ నాయకులు విమర్శలు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే గులాబీ దళం విమర్శల బాట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా రుణమాఫీ చేయడం వల్ల ప్రతి రైతు ఆనందంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందిస్తున్న దిగ్గజ కాంగ్రెస్ మంత్రులను విమర్శిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వైశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ తలుగు అనిల్, జయంతి, బాలిశెట్టి సత్యభామ, కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలలు - హాస్టలను సందర్శించిన రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు



**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 3:**
జిల్లా కేంద్రంలోని వివిధ మూడు పాఠశాలల్లో హాస్టల్లలో మౌలిక వసతుల సౌకర్యాలపై పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, మొదటగా మహబూబాబాద్ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సంప్రదించి పిల్లలతో మమేకమై పలు విషయాలను అడిగి తెలుసుకుని అనంతరం వంట సామాగ్రి గది మరియు ఆహార పదార్థాలు నిలువ గదులను పరిశీలించిన అనంతరం వంటగది లో పిల్లలకు తయారుచేసిన ఆహారం అన్నం ను పరిశీలించి తృప్తి చెందారు,అక్కడ నుండి పత్తి పాక శివారులోని స్టార్ బాయ్స్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.అనంతరం మహబూబాబాద్ పట్టణం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాలికల కళాశాలను సందర్శనకు వెళ్లగా మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పూల మొక్క అందజేశారు.అనంతరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ హై స్కూల్ లో పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న చదువు,వసతుల వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు,వసతి గృహం లోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్, వంటగది,తరగతి గదులను,పరిసరాలను పరిశీలించారు.వారి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి మహబూబాబాద్ కృష్ణవేణి,జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా నాయక్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్,తహసిల్దార్,ఆర్ సి ఓ లు,సంబంధిత ప్రిన్సిపల్,వార్డెన్లు తదితరులున్నారు.

# బీఆర్ఎస్ గురుకుల బాటలో తీవ్ర ఉద్రిక్తత

## ఏనుగుల రాకేష్‌రెడ్డి సహా 50మంది అరెస్టు

**హైదరాబాద్,డిసెంబర్3:**
బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కార్యక్రమం వరంగల్‌లో ఉద్రిక్తతకు దారి తీసింది. హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆయన అనుచరులు దాదాపు 50 మంది హనుమకొండ జిల్లా పరిధి మడికొండలోని గురుకులానికి వెళ్లారు. హాస్టల్ లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ స్థానిక పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో గులాబీ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఇరువర్గాల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం నడించింది. అప్పటికే పోలీసులు బలగాలు అక్కడ మోహరించడం, బీఆర్ఎస్ నేతలకు, వారికి మధ్య తోపులాట జరగడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పరిస్థితి చేయి దాటే అవకాశం ఉంటడంతో రాకేష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలను మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంట పాటు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా.. అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు బాగయ్యేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని.. బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు 'గురుకుల బాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తామేమీ సంఘ విద్రోహ శక్తులం కాదన్నారు. అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు సహాయం చేయడానికే వచ్చామని, అంతే తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఎన్నడూ ఇంత నిర్బంధం చూడలేదన్నారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా గడిచిన పది నెలల కాలంలోనే మొత్తంగా 49 మంది విద్యార్థులు మరణించారని.. రాకేష్ రెడ్డి ఆరోపించారు. సుమారు 1500 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారన్నారు. గురుకుల పాఠశాల పిల్లలు హాస్టల్‌లో కంటే హాస్పిటల్‌లోనే ఎక్కువగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో అంతా బాగానే ఉంటే బీఆర్ఎస్ నేతలను అడ్డుకోవడం ఎందుకని ప్రశ్నించారు. అసలు లోపలికి అనుమతి ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాక ఉపాధ్యాయులను అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేస్తోందని, పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను గేటు దగ్గర కాపలాకు పెడుతోందని విమర్శించారు. సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వం ఇలాంటి నిర్బంధాలకు పాల్పడడం దుర్మార్గమని విమర్శించారు. ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా గురుకులాల్లో సమస్యలు పరిష్కరించేంత వరకు తమ పోరాటం ఆగదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101